REGD. NO. M. 3152

7—11—52 శుక్రవారం

# భారతరైతాంగ పూజ్యనాయకుడు రంగాజీ!

ESTD: 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 24 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 45 |
|---|---|---|

అడుగులకు మడుగులొత్తడం చేతగానితనం తప్ప, వ్యక్తిత్వము, విశేషమైన ప్రతిభ, అనంతమైన అనుభవము, రైతుహృదయముగల రంగాజీ సేవను స్వతంత్ర భారత దేశంలో ప్రధాని నెహ్రూ వినియోగించుకోలేక పోవడంకంటే మరొక కారణ మేముంటుంది? దేశంలో యదార్థ పరిస్థితులు తెలియడమే గాక, విదేశాల పర్యటనలలో విశేషంగా రంగాజీ గడించిన అనుభవం భారత ప్రభుత్వానికి, ఆహారశాఖలకు ఎంత వుపయోగపడి వుండేదో వేరుగా చెప్పనవసరం లేదు. సాహిత్యశక్తి మున్ని, రాజకీయశక్తులు చాలవు. కార్యాచరణంటే, రైతుగా, రైతులమధ్య, రైతులకోసంగా నిరంతరం పనిచేసిన, చేస్తున్న రంగాజీసేవ ఆహారసమస్యల పరిష్కారానికి ఎంతో దోహద మొనరించగలిగివుండేది. అలాంటి పదవకాలాన్ని భారత రైతాంగం కోల్పోవడం దురదృష్టం.

రంగాజీసేవ ప్రభుత్వంద్వారా భారత రైతాంగానికి ద్విగుణీకృతంగా త్వరలో లభ్యపడాలని ఆకాంక్షిస్తూ, ఈ జన్మదిన శుభసమయంలో ఆంధ్ర రైతాంగం తరఫున, ప్రత్యేకంగా జమీన్ రైతుల తరఫున మా శుభకాంక్షలు అందజేస్తున్నాం.

---

ఆయు రారోగ్య సంప దావాప్తి రస్తు
దేశ కల్యాణ భావ సందీప్తి రస్తు
రైతు శ్రామికజన శుభప్రాప్తి రస్తు
చిరతర త్వదీ యాభీష్ట సిద్ధిరస్తు

# జన్మదిన శుభాకాంక్షలు

ఈనాటితో ఆచార్యరంగా 53.వ పడిలో [illegible]కుంటున్నారు.

యావద్భారత దేశానికి పూజ్య మహాత్మాజీ జయంతి ఎంత పరమపవిత్రమైనదో, ఆంధ్ర దేశానికి రంగాగారి జన్మదినం అంతవిలువైనది.


ఏ ఆంధ్రనాయకుని జన్మదినానికి యివ్వని ప్రాధాన్యత, విలువ ఈయనొక్కడికే యివ్వడానికి కారణమేం?

నిరాడంబరమై, విప్లవ ప్రతిభాశక్తులుగా, విప్లవవాదులనబడే వారిచేత విస్మరింపబడుతుండిన రైతాంగంలో విప్లవశక్తి వుందని ప్రత్యక్షంగా నిరూపించిన మహానాయకుడు ఆచార్యరంగా! అందువల్లనే ఆంధ్రరైతాంగం ప్రేమపురస్సరంగా నీరాజనాలర్పిస్తుంది! ముఖ్యంగా జమీన్ రైతాంగం రంగాజీని తమపాలిటి భాగ్యదేవతగా భావించడంలో ఆశ్చర్యంలేదు!

ఎప్పుడూ రైతుకలవరింపే! రైతే రంగాజీ ఆరాధ్య దైవమేమోననిపిస్తుంది. ఆయన కలవరింతంతా పల్లెసీమలు, రైతాంగమే! ఏ రచన సాగించినా రైతులకొరకే, ఏ వుపన్యాసమిచ్చినా రైతు కష్టనిష్టూరాలను వ్యక్తంచేయడమే, ఏ అధికారం కావాలన్నా రైతుకొరకే! ఇంతెందుకు రైతాంగమే రంగాజీ, రంగాజీయే రైతాంగమంటే అతిశయోక్తి కాదు!

ఇందులో వ్యక్తిగతంగా ఆయనకు చాల నష్టమనే విషయం ఆయనకు తెలుసు. బస్తీల దోపిడీని నిరసిస్తాడు. పల్లెల ధనం పట్టణాల విలాసానికి వినియోగింపబడడాన్ని ఖండిస్తాడు! పల్లెలంటే, పట్టణాలు అధికంగాదు, దేశానికి జీవనాధారమైన రైతు, పల్లెసీమ చక్కబడాలి, పట్టణజీవితం ఎంత సుఖప్రదంగా వుంటుందో, పల్లెజీవితమూ అంతఆకర్షణీయంగా వుండాలని రంగాజీ కోరిక. అందువల్లనే బస్తీప్రజల ఆగ్రహానికి గురియౌతూవుంటారు. విద్య, విజ్ఞానము, నోరుగల్ల బస్తీప్రజలను వ్యతిరేకం చేసుకోవడం రాజకీయాలలో పైకి రావలసిన వ్యక్తికి ఎంత నష్టదాయకమో వేరే చెప్పనవసరంలేదు! కాని అదిఆయనకు తృణప్రాయం!

రాజకీయాలలోకూడా రంగాగారి విశిష్ట వర్తన, అంతరంగికులు తప్ప తెలుసుకోలేరు. నిర్మొగమాటంగా, ముక్కుసూటిగాపోయే తత్వం రంగాజీది. ముఖస్తుతులు, మూడుబూరాలు రంగాగారికి చేతగానిపనులు. అందువల్లనే మూడైదు సంవత్సరాల నిస్వార్థత్యాగసేవ చేసినాకూడా, రంగాగారు వున్నచోటనే వున్నారు. అధికారంలోవున్న అగ్రనాయకుల



# భారత రైతోద్యమ విధాత
## అవ్యాజ ప్రజా సేవకుడు
# ఆచార్య రంగాజీ
## ఆదర్శ జీవితం

రైతు రక్షణమే తన రక్షణగా భావించి తెలుగు రైతాంగాన్నే గాక, విశాల భారత రైతాంగాన్ని నిద్రమంచి మేల్కొల్పిన ఆచార్య రంగాగారు గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా లోని నిడుబ్రోలు గ్రామములో రైతు వంశమునందు 1900 సంవత్సరము నవంబరు ఏడవ తారీఖున జన్మించారు. అందుచేతనే నవంబరు ఏడవ తారీఖు నవభారత చరిత్రలో ఒక మహా పర్వదినం. రైతాంగానికి ఒక పండుగ.

ఆ శుభదినమే నేడు రైతాంగ ఉద్యమ కర్తను సృష్టించిన పుణ్యానికి నోచుకున్నది. మట్టి ముద్దలను మహాత్యాగులుగా తీర్చిదిద్దిన మహానాయకుని కన్న భాగ్యాన్ని వడిలో వేసుకొన్నది.

భారత సాంప్రదాయప్రకారము అయిదో ఏట అక్షరాభ్యాసము జరిగినది. కాని ఆయన పదవయేట తల్లి పరలోకగతురాలు అయింది. అప్పటినుండి ఆయన పెదతల్లిగారైన మంగమ్మగారే రంగాగారిని తీర్చిదిద్దుకొచ్చింది.

గొర్రెపాటి వెంకట సుబ్బయ్య చౌదరి
(విద్యార్థి)

రంగాగారికి మొదటిలో చదువు అంటే ఇష్టముండేదికాదు. కాని ఒక రోజున రంగాగారి మేనమామగారు కొన్ని పుస్తకములను యింటికి తీసుకరాగా వానిలో ఒక పుస్తకమును చదువుట మొదలిడసాగారు. ఆ పుస్తకము ఆయనకు చదువుయందు ఉత్సాహాన్ని కల్పించింది. దానిపేరే "రాణీ సంయుక్త"

తల్లి చనిపోయిన మూడు సంవత్సరాలకే మేనమామగారుకూడా స్వర్గస్థులైనారు. ఆయన లక్షరూపాయల ఆస్తి వీరికి దక్కింది. అందువలన రంగాగారు [illegible] వెళ్లి చదువుటకు అవకాశము కలిగింది.

1917 సంవత్సరమునుండి రంగాగారు గ్రంథాలయ ఉద్యమము, వరకట్ననిషేధం, స్త్రీ పునర్వివాహం, పురోహితుల అక్రమ చర్యలను గురించి విరివిగా ప్రాంతములలో ప్రచారము సాగించారు.

తరువాత "రైతు" అను పత్రికనుస్థాపించి నడుపుచూవున్న రోజులలో ఒక మహావ్యక్తి వచ్చి "నీవు ఇంగ్లాండువెళ్లి విద్యాభ్యాసం చేసి మన రైతాంగాన్ని యుద్ధరించవలెను." అని కోరాడు. అప్పుడు గుంటూరు కాలేజిని వదలి ఇంగ్లాండువెళ్లి చదువు సాగించాడు.

అక్కడ యంతో ఉత్తీర్ణులై 1923 లో మనదేశానికి తిరిగివచ్చి రైతు, కూలీ సభలనుజరిపారు. 1926 ఆ ప్రాంతములో తన ధర్మపత్నియైన శ్రీమతి భారతీదేవిగారిని తనవెంట యూరపు తీసుకవెళ్లి కొంతకాలము మకాంచేశారు రంగాగారు. అప్పుడుండుటూ ఒక అర్థిక పరిశోధన జరిపి "అర్థశాస్త్ర" కళాశాలవారిచే "బిలిట్" అను బిరుదాన్ని పొందారు.

1925 సంవత్సరములో డాక్టర్ బిసెంట్ అనీ కలకత్తాకి, చదువుకొన్నవారికి ఓటు వుండాలి యని అంటూవుండగా, స్త్రీ, పురుష, కుల, మత భేదములు లేకుండ సమాన ఓటింగు హక్కు కావాలన్న రంగాగారి వాదాన్ని మహాత్ముడు అంగీకరించారు.

1927 సంవత్సరమున సతీసమేతముగా మనదేశానికి తిరిగివచ్చారు. అప్పుడు పచ్చయప్ప కళాశాలల యొక్క పచ్చయప్ప కళాశాలలో కొన్నిశాఖలకు ప్రధాన అధ్యాపకులుగా నియమించబడ్డారు. ఆ కళాశాలలో రంగాగారు



ప్రత్యేకము B. A. కు M. A. కు పాఠాలు చెప్పుచుండేవారు.

1930 సం॥ లో రైతు, జమీందారీరైతు సంఘాలను స్థాపించారు. ఆ సంఘాలను ప్రచారములోనికి తీసుకవచ్చారు.

1935 లో భారతరైతాంగాన్ని మేల్కొల్పి రైతుసంఘాల ఐక్యతను బోధించి కిసాన్ సంఘాలను ఏర్పాటుచేశారు. వాటిని అభివృద్ధి పరచారు.

1946 సంవత్సరములో కేంద్రశాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పనిచేసి రైతాంగానికి, పీడితప్రజానీకానికి అపారమైన సేవ చేశారు.

రంగాగారికి సహాయము చేయుచున్న లచ్చన్న, తిమ్మారెడ్డి, గొట్టిపాటి, వన్నపనేని, యస్. వి. రామానాయుడు, రాళిరెడ్డి, ఓబుల రెడ్డిగార్లు ఆంధ్ర రైతాంగంలో నిరంతరం సేవ చేయుచున్నారు.

'ఆసియాఖండ అంతర్జాతీయ సభలకు భారత ప్రతినిధిగా వెళ్లి భారతదేశ గౌరవాన్ని నిలబెట్టగలిగాడు. గాంధీ, నెహ్రూ, పటేలు తరువాత రైతాంగ హృదయములో మారుమ్రోగిన వ్యక్తి ఆచార్యరంగాగారే.

### రంగాగారి ప్రజాసేవ:

రంగాగారి రైతాంగసేవనుగురించి చెప్పాలంటే చాల ప్రయాసతోకూడినది. రంగాగారి రైతాంగసేవనుగురించి చెప్పుటకు మరొక

● కొరత 10-వ పేజీలో



# 12-11-52 నుండి నెల్లూరు వినాయకలో

13-11-52 నుండి ప్రతిరోజు 3 ఆటలు!

మామూలుగా ఉదయం 9 నుండి అడ్వాన్సుగా 1-8-0, 1-0-0 తరగతులకు

టిక్కెట్లు అమ్మబడును




## ఆంధ్రదేశంలో ఆబాలగోపాలం చూచి ఆనందిస్తున్న అత్యద్భుతచిత్రం

## తక్కినచోట్ల 5-వవారం విజయవంతంగా నడుస్తున్నది

Edited, Printed and Published by N. Sree Rammurthy, at the Zamin Ryot Power Press, 170 Thippарatavari St., Nellore.